మహిళా మావోయిస్టు లొంగుబాటు

ప్రోత్సాహక నగదు అందజేస్తున్న ఎస్పీ రోహిత్ రాజు

కొత్తగూడెం క్రైం, డిసెంబర్ 5: మావోయిస్టు పార్టీ సిద్ధాంతాలపై అసంతృప్తితో ఓ నాయకురాలు జిల్లా పోలీస్ అధికారుల ఎదుట లొంగిపోయింది. ఈ మేరకు ఎస్పీ బిరుదరాజు రోహిత్ రాజు గురువారం ప్రకటన చేశారు. అందులోని వివరాలు.. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా పామేడు పోలీస్ స్టేషన్ పరిధిలోని మెట్టగూడేనికి చెందిన మడివి మంగ్లీ, 2003లో అప్పటి ఎల్ఓఎస్ కమాండర్ సుక్కు ప్రోత్సాహంతో మావోయిస్టు పార్టీ అనుబంధ చైతన్య ప్రజానాట్య మండలిలో చేరింది. మావోయిస్టు పార్టీ నాయకురాలిగా పనిచేస్తున్నది. 2007లో కుంట పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇంజరం గ్రామం వద్ద భద్రతా బలగాలపై ఐఈడీ దాడిలో పాలొన్నది. 2009లో కుంట పోలీస్ స్టేషన్ పరిధిలోని పడిమెట్ గ్రామ సమీపంలో భద్రతా బలగాలపై జరిగిన దాడిలో కీలక పాత్ర పోషించింది. కొంతకాలంగా మావోయిస్టు పార్టీ సిద్ధాంతాలపై, ఆచరణపై అసంతృప్తితో బయటకు రావాలని, జనజీవన స్రవంతిలో కలవాలని నిర్ణయించుకుంది. పోలీసులకు లొంగిపోయింది. ఆమెకు ప్రోత్సాహక నగదును ఎస్పీ అందజేశారు.

జాతీయ స్థాయి పోటీలకు జిల్లా అథ్లెట్లు

కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 5: అథ్లెటిక్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఒడిశా రాష్ట్ర రాజధాని భువనేశ్వర్‌లోని కళింగ స్టేడియంలో ఈ నెల 7 నుంచి 11వ తేదీ వరకు జాతీయ స్థాయి జూనియర్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ పోటీలు జరగనున్నాయి. వీటిలో పాల్గొనే తెలంగాణ జట్టులో జిల్లా అథ్లెట్లు ఎనిమిది మందికి చోటు దక్కింది. వీరిలో అమ్రిన్, శ్రీవిద్య దొర, శ్రీతేజ (భద్రాచలం), వేదశ్రీ, సంగీత, ఇందు (కొత్తగూడెం), అభినవ నాయక్ (పాల్వంచ), కరుణ (కాచినపల్లి) ఉన్నారు. వీరితో పాటు అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మహిధర్, కోచ్‌లు నాగేందర్, నాగరాజు, జన్ను గిరిప్రసాద్, మల్లికార్జున్‌లను జిల్లా యువజన క్రీడల అధికారి పరంధామరెడ్డి, ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ యుగంధర్‌రెడ్డి అభినందించారు.

ఎమ్మెల్యే మాటలు బేఖాతర్

తాగునీరు అందించని అధికారులు
భగరథపై కుదరని నమ్మకం
తాగునీటి సమస్యతో గిరిజన గ్రామాలు

మర్కోడు ట్యాంక్‌ను పరిశీలిస్తున్న భగీరథ డీఈ పద్మావతి

ఆళ్ళపల్లి, డిసెంబర్ 5: పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాటలు నీటి మాటలేనని మర్కోడు గ్రామ ప్రజలు విమర్శించారు. శుక్రవారం ఎమ్మెల్యే పర్యటన ఉందని తెలుసుకున్న మిషన్ భగీరథ అధికారులు ఉమ్మడి మర్కోడు పంచాయతీలోని ట్యాంకులను హడావుడిగా గురువారం పరిశీలించారు. ఎమ్మెల్యే సెప్టెంబర్, అక్టోబర్‌లో పంచాయతీలో పర్యటించిన సమయంలో మహిళలు తాగునీరు అందడం లేదని చెప్పగా వారం రోజుల్లో సమస్య పరిష్కరించాలని భగీరథ అధికారులను ఆదేశించారు. రెండు నెలలు గడిచినా సమస్య పరిష్కరించకుండా వదిలేశారు. నేడు ఆళ్ళపల్లి మండలంలో జరిగే ఎమ్మెల్యే పర్యటించనున్న నేపథ్యంలో ప్రజలకు మహిళలకు ఏం సమాధానం వెల్లడిస్తారో వెచి చూడాలి.

విద్యుదాఘాతంతో కార్మికుడు మృతి

బూర్గంపహాడ్, డిసెంబర్ 5: విద్యుదాఘాతంతో కార్మికుడు మృతిచెందిన ఘటన మండల పరిధిలోని ఉప్పుసాక గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన భూక్యా వెంకటేష్ (28) పంచాయతీకి సంబంధించిన బోరు(చేతిపంపు)కు మరమ్మతులు చేస్తున్నాడు. ఈ క్రమంలో బోరు నుంచి పైపును పైకి లాగుతుండగా పైన ఉన్న విద్యుత్ తీగలకు ఇనుపరాడ్డు తాకగా షాక్‌కు గురై వెంకటేష్ అక్కడికక్కడే మృతిచెందాడు. సమాచారం తెలుసుకున్న ఎస్సై రాజేష్ ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడికి భార్య అరుణ, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఘటనకు సంబంధించి ఇప్పటివరకు కేసు నమోదు కాలేదని ఎస్సై తెలిపారు. వెంకటేష్ తల్లి బద్రి గతంలో ఇక్కడ పారిశుధ్య కార్మికురాలిగా పనిచేస్తూ పదవీ విరమణ పొందడంతో తన స్థానంలో వారం రోజుల క్రితం వెంకటేష్ పంచాయతీ కార్మికునిగా విధులు నిర్వహిస్తుండగా ఈ ఘటన జరిగిందని కుటుంబసభ్యులు వాపోయారు.

కలుపు మందు కలపడంతో ఎండిపోతున్న మిరప

చంద్రుగొండ, డిసెంబర్ 5: పంటపై తెగుల్ల కోసం మందు పిచికారీ చేసే నీటిలో ప్రత్యర్థులు కలుపుమందు కలపడం వల్ల ఆ నీటితో మిరపతోటకు మందు పిచికారీ చేయడంతో మూడు ఎకరాల మిరపతోట ఎండిపోయిందని రైతు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బాధిత రైతు కథనం ప్రకారం.. రావికంపాడు గ్రామానికి చెందిన ఇమ్మడి శ్రీను ఇదే గ్రామంలో మూడు ఎకరాలు కౌలుకు తీసుకొని మిరప సాగు చేస్తున్నాడు. తోట కాపు దశకు చేరుకుంది. పంటపై పూత, కాపు కోసం మందు కొట్టేందుకు పొలానికి వెళ్లగా అక్కడ ఉన్న నీటి డ్రమ్ములో గుర్తుతెలియని వ్యక్తులు కలుపు మందు కలిపారు. గమనించని రైతు ఇమ్మడి శ్రీను ఈ నీటిని ఉపయోగించి మందు పిచికారీ చేశాడు. రెండు రోజుల తర్వాత నుంచి పంట ఎండిపోవడం ప్రారంభమైంది. బాధిత రైతు గురువారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదుపై విచారిస్తున్నామని ఎస్సై శివరామకృష్ణ తెలిపారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

CHANGE OF NAME

★I,THASLEEM SULTHANA CHANGED MY NAME AS MOHAMMED THASLEEM SULTHANA W/O MOHAMMED GOUSE R/O. H.NO. 8-1-26, GATTAIGUDEM, PALONCHA - 507115, BK DIST TG.
KMM

WANTED

★ప్రముఖ ప్రసిద్ధిగాంచి కంపెనీలో Team Leadersగా కొత్తగూడెం పరిసర ప్రాంతాలలో పనిచేయుటకు M/F కావలెను., Qly. 10th, ఆపైన, Age : 25సం॥పైన, సంప్ర ॥ 9393055164
KMM

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

హరీశ్‌రావు అరెస్ట్ అక్రమం

పినపాక : విలేకర్లతో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు రాజు బుల్లిబాబు, ముక్కు వెంకటేశ్వరరెడ్డి, కామేశ్వర రావు, షేక్ జాంగీర్ పాల్గొన్నారు.

పినపాక, డిసెంబర్ 2: ప్రభుత్వ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేసిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావును అరెస్ట్ చేయడం అక్రమమని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పగడాల సతీష్‌రెడ్డి అన్నారు. గురువారం ఏడూళ్ళబయ్యారం క్రాస్‌రోడ్‌లోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని తరుచూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడంతో కక్ష పూరితంగా అక్రమ అరెస్ట్‌లు చేస్తున్నారని అన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజల కోసం ప్రశ్నిస్తుంటే ప్రభుత్వం తట్టుకోలేక అక్రమ కేసులు పెట్టిస్తుందన్నారు. రానున్న రోజుల్లో ప్రజలే తగిన బుద్ధి చెప్తారన్నారు. సమావేశంలో కోలేటి భవానిశంకర్, పానుగోటి భద్రయ్య, రవివర్మ, గుమ్మడి గాంధీ, సాగి రావు, షేక్ జాంగీర్ పాల్గొన్నారు.

సేంద్రియ ఎరువులతో భూసారం పెంపు

మాట్లాడుతున్న డీఏవో బాబురావు, హెచ్ఆర్ఎస్‌లో కొబ్బరి మొక్క నాటుతున్న శాస్త్రవేత్తలు

చుంచుపల్లి, డిసెంబర్ 5: రైతులు రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించాలని, సేంద్రియ ఎరువుల వినియోగంతో భూమి సారం పెరుగుతుందని జిల్లా వ్యవసాయ అధికారి(డీఏవో) బాబురావు అన్నారు. మండలంలోని ప్రశాంతినగర్ రైతు వేదికలో వ్యవసాయ శాఖ, కేవీకే ఆధ్వర్యంలో గురువారం ప్రపంచ మృత్తికా దినోత్సవం జరిఇంది. మట్టి ప్రాధాన్యతను, భూ సారం పెంపును రైతులకు వివరించారు. ఏవో రాజేశ్వరి, కేవీకే కో-ఆర్డినేటర్ నారాయణమ్మ, శాస్త్రవేత్త శ్రీనివాస్, ఏఈవో మమత పాల్గొన్నారు.

అన్నపురెడ్డిపల్లి, డిసెంబర్ 5: రైతులు భూసార పరీక్షలను చేయించుకోవాలని ఏవో అనూష అన్నారు. గురువారం మండల కేంద్రంలో మట్టి నమూన పరీక్షలపై రైతులకు ఆమె అవగాహన కల్పించారు. ఏఈవో ప్రశాంత్ పాల్గొన్నారు.

అశ్వారావుపేట, డిసెంబర్ 5: రైతులు వ్యవసాయ నేలల ఆరోగ్యాన్ని కాపాడుకున్నప్పుడే నాణ్యమైన అధిక దిగుబడులు సాధించగలరని ఉద్యాన పరిశోధనా కేంద్రం శాస్త్రవేత్తలు డా.జి.విజయ కృష్ణ, డా.వి.మౌనిక స్పష్టం చేశారు. స్థానిక హెచ్ఆర్ఎస్‌లో గురువారం మృతిక దినోత్సవం పురస్కరించుకుని వారు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భూమి ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత రైతులపై ఉందని గుర్తు చేశారు. నాణ్యమైన పంట దిగుబడులు పొందడానికి భూమి యొక్క ఆరోగ్యం అత్యంత ఆవశ్యకమని అన్నారు. కార్యక్రమంలో సిబ్బంది కట్టా సుబ్బారావు, ఆకాంక్ష, రామకృష్ణ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 5: భూసార సంరక్షణను బాధ్యతగా తీసుకోవాలని వ్యవసాయ కళాశాల అసోషియేట్ ఇన్‌చార్జ్ డీన్ డా.ఐవీఎస్ రెడ్డి రైతులకు సూచించారు. స్థానిక వ్యవసాయ కళాశాలలో గురువారం మృతిక దినోత్సవం నిర్వహించారు. కళాశాల శాస్త్రవేత్త డా.ఎం.రాం ప్రసాద్, డా.కె.నాగాంజలి, శాస్త్రవేత్తలు డా.కోటేశ్వర్, డా.టి.పావని, డా.పి.శ్రీలత పాల్గొన్నారు.

దమ్మపేట రూరల్, డిసెంబర్ 5: నేల తల్లిని కాపాడుకుందామని దమ్మపేట మండల వ్యవసాయాధికారి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. దమ్మపేట శివారు మల్లారంలోని రైతు వేదిక వద్ద గురువారం ప్రపంచ మృత్తిక దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు భూసార పరీక్షలు చేయించుకుని అవసరమైన మేరకే ఎరువులు వినియోగించాలని సూచించారు. కార్యక్రమంలో ఏఈవో దీప్తి రైతులు పాల్గొన్నారు.

కారుణ్య నియామకాల కోసం ముఖాముఖి

ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న అధికారులు

ఇల్లెందు రూరల్, డిసెంబర్ 5: సింగరేణిలో కారుణ్య నియామకాల కోసం అధికారులు ముఖాముఖీ ఇంటర్వ్యూలు నిర్వహించారు. గురువారం జీఎం కార్యాలయంలో ఎస్ఓటూ జీఎం బొల్లం వెంకటేశ్వర్లు, ఏజెంట్ ఓసీ కృష్ణ మోహన్‌రావు అధ్వర్యంలో ఇంటర్వ్యూలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడతూ.. ఇల్లందు ఏరియా, జేకే 5ఓసీ, సెక్యూరిటీ డిపార్ట్‌మెంట్ నుంచి కారుణ్య నియామకాల కోసం ఉద్యోగుల వారసుల పిల్లలకు వారి కుటంబ సభ్యుల సమక్షంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. వైద్యపరీక్షల ఆనంతరం నియమక ఉత్తర్వులు అందజేశారు.

జేఏసీ ఆధ్వర్యంలో 7న ఆటోలు బంద్

బూర్గంపహాడ్, డిసెంబర్ 5: తెలంగాణ ఆటో యూనియన్ జేఏసీ పిలుపు మేరకు 7వ తేదీన బూర్గంపహాడ్ మండల వ్యాప్తంగా ఆటోల బంద్ నిర్వహిస్తున్నట్లు ఆటో యూనియన్ల బాధ్యులు గురువారం వెల్లడించారు. సారపాకలో అన్ని ఆటో యూనియన్లు కలిసి సమావేశం నిర్వహించి జేఏసీకి మద్దతు తెలిపాయి. మండలంలో 10 అడ్డాల్లో యూనియన్లు ఉన్నాయని, ఫ్రీ బస్సుల కారణంగా ఆటో కార్మికులు కిరాయిలు లేక ఇబ్బందులు పడుతున్నారని, ఆటోల కిస్తీలు కట్టలేక ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆటో యూనియన్ల అధ్యక్షులు సాదిక్‌పాషా, శ్రీను, సాంబ, వెంకటేశ్వర్లు, వెంకన్న, పవన్, జాని, నర్సింహారావు, సయ్యద్ టిప్పుసుల్తాన్‌తో పాటు ఆటో కార్మికులు పాల్గొన్నారు.

జూలూరుపాడు, డిసెంబర్ 5: ఆటో కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలన్న డిమాండుతో ఈ నెల 7న ఆటోల బంద్ నిర్వహించనున్నట్లు ఆటో వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) జిల్లా సహాయ కార్యదర్శి గార్లపాటి శివ కృష్ణ చెప్పారు. ఈ బంద్ వాల్ పోస్టర్‌ను గురువారం జూలూరుపాడులో నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. నాయకులు గార్లపాటి వీరభద్రం, పానుగంటి మహేష్, బుడెన్, నరసింహారావు, శివ, దాసు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

ఇల్లెందు, డిసెంబర్ 5: గ్రామ పంచాయతీ కార్మికులకు పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య(ఐఎఫ్‌టీయు) జిల్లా ప్రధాన కార్యదర్శి కొక్కు సారంగ పాణి, పంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జటంగి వెంకన్న అన్నారు. గురువారం ఇల్లెందు ఐఎఫ్‌టీయు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సంఘం సమావేశంలో వారు మాట్లాడారు. నరసింహారావు, నాగేశ్వరరావు, డి.ప్రసాద్, మోహన్‌రావు, సామెల్, కిశోర్ పాల్గొన్నారు.

అన్నదానానికి వితరణ

భద్రాచలం, డిసెంబర్ 5: భద్రాచలం సీతారామచంద్రస్వామి దేవస్థానంలో అన్నదానానికి కొత్తగూడెం లక్ష్మీదేవిపల్లి ప్రశాంతినగర్‌కు చెందిన దశరథ రామయ్య, కనకమ్మ దంపతులు రూ.50వేలు వితరణగా అందజేశారు. ఈ వితరణను ఆలయ అధికారులకు సమర్పించారు. అనంతరం రామయ్యను దర్శించుకుని పూజలు చేశారు. అర్చకులు వారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు పాల్గొన్నారు.

సీలింగ్ ఫ్యాన్లు అందజేత

పాల్వంచ, డిసెంబర్ 5: స్థానిక ప్రభుత్వ పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలలకు నాలుగు సీలింగ్ ఫ్యాన్లను లయన్స్ క్లబ్ ఆఫ్ పాల్వంచ గోల్డ్ బాధ్యులు గురువారం అందజేశారు. అధ్యక్షుడు పోట్రు సతీష్, కార్యదర్శి మాడిశెట్టి రాజమనోహర్, బాధ్యులు ఆరుద్ర సత్యనారాయణ, కత్తి శ్రీనివాస్, హెచ్ఎం భద్రూనాయక్ పాల్గొన్నారు.

10 నుంచి సీఎం కప్ పోటీలు

పాల్వంచ, డిసెంబర్ 5: రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే సీఎం కప్ క్రీడా పోటీల్లో భాగంగా మండల స్థాయి పోటీలను పట్టణంలోని శ్రీనివా కాలనీ వద్ద ఉన్న మినీ స్టేడియంలో ఈ నెల 10 నుంచి 12వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ సుజాత ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల వారు ఆన్‌లైన్‌లో ఈ నెల 7వ తేదీ నాటికి రిజిస్టర్ చేసుకోవచ్చని పేర్కొన్నారు.

యువకుడిపై దాడి

కొత్తగూడెం క్రైం, డిసెంబర్ 5: ఓ యువకుడిపై ఇద్దరు దాడి చేశారు. కొత్తగూడెంలోని దుర్జన్ బస్తీకి చెందిన దినసరి కూలీ మాలోతు జయరాజుకు చెందిన ద్విచక్ర వాహనాన్ని గురువారం బలవంతంగా తీసుకెళ్లేందుకు అదే బస్తీలోని బన్ను, బాబూ క్యాంపునకు చెందిన తరుణ్ ప్రయత్నించారు. అడ్డుకోబోయిన జయరాజుపై వారిద్దరూ దాడి చేశారు. అతడి తల పగలింది. దీంతో బన్ను, తరుణ్ పారిపోయారు. బాధితుడి ఫిర్యాదుతో వన్ టౌన్ పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.త

విత్తన డీలర్‌పై కేసు నమోదు

అన్నపురెడ్డిపల్లి, డిసెంబర్ 5: నాసిరకం వరి విత్తనాలతో రైతులను మోసం చేసిన డీలర్‌పై అన్నపురెడ్డిపల్లి పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. బాధిత రైతుల కథనం ప్రకారం.. మండలంలోని రాజాపురం గ్రామానికి చెందిన నలుగురు రైతులు ఈ ఏడాది వర్షాకాలంలో ఖమ్మం జిల్లా, సత్తుపల్లి నుంచి వరి విత్తనాలు కొనుగోలు చేసి సాగు చేశారు. ఎకరాకు 3 నుంచి 5 క్వింటాళ్ల వరకు దిగుబడి తగ్గింది. నష్టపోయిన రైతులు కొనుగోలు చేసిన విత్తన రశీదు లతో పోలీసులను ఆశ్రయించారు. సంబంధిత డీలర్ విత్తన రకానికి సంబంధించిన రశీదులో లాట్ నంబర్ మార్చి ఇచ్చినట్లు పోలీసులు గుర్తించారు. డీలర్ సాయికృష్ణపై చీటింగ్ కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై ప్రసాద్ తెలిపారు.

ఉద్యోగాలను రెగ్యులర్ చేయాలి

టేకులపల్లి, డిసెంబర్ 5: సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగాలు రెగ్యులర్ చేయాలని కోరుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులు గురువారం ఎంఈవో ఏ జగన్‌కు వినతిపత్రం అందజేశారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షుడు బాదావత్ భాస్కర్, ప్రధాన కార్యదర్శి పార్వతి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు రెగ్యులరైజ్ చేస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరారు. సమగ్ర శిక్ష, కేజీబీవీ ఉపాధ్యాయులు, వర్కర్స్, ఎంఐసీ, సీసీవోలు, ఐఈఆర్‌పి ఉద్యోగులు పాల్గొన్నారు.

కాంట్రాక్టు కార్మికుల వేతనాలు విడుదల చేయాలి

భద్రాచలం, డిసెంబర్ 6: భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు విడుదల చేయాలని కోరుతూ గురువారం సీఐటీయూ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సీఐటీయూ కన్వీనర్ ఎంబీ నర్సారెడ్డి, కాంట్రాక్టు కార్మికులు ఆసుపత్రి సూపరింటెండెంట్ రామకృష్ణకు వినతిపత్రం అందజేశారు. అజయ్‌కుమార్, ఆసుపత్రి వర్కర్స్ రమాదేవి, రమణ, అంజలి, కుమారి, మమత, బాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల తనిఖీ

చర్ల, డిసెంబర్ 5: మండలంలోని ఎల్‌డబ్ల్యూసీ అంగన్‌వాడీ కేంద్రాలను డీడబ్ల్యూవో స్వర్ణలత లెనినా గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. దానవాయిపేట, చిన్నమిడిసిలేరు, ఆంజనేయపురం, రేగుంట, సి కొత్తూరు అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించారు. అనంతరం చర్లలోని ఐసీడీఎస్ కార్యాలయంలో అధికారులు, సిబ్బందితో ఏర్పాటు చేసిన రివ్యూ సమావేశంలో పాల్గొన్నారు. సమావేశంలో ట్రైబల్ వెల్‌ఫేర్ ఏఈ శ్రీనివాస్, సీడీపీవో చైతన్య, ఎంపీడీవో ఈదయ్య పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

భద్రాచలం, డిసెంబర్ 5: భద్రాచలానికి ఆనుకుని ఉన్న ఏపీలోని ఎటపాక మండలం గుండాల ఇసుక ర్యాంపు వద్ద స్టాక్ పాయింటు నుంచి గురువారం సాయంత్రం ట్రాక్టర్‌లో ఇసుకతో వస్తుండగా ఎస్సై వీఎన్ రావు పట్టుకుని స్టేషన్‌కు తరలించారు. అక్రమంగా ఇసుక రవాణా చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

అంతర్గత రోడ్ల నిర్మాణాల కోసం పరిశీలన

టేకులపల్లి, డిసెంబర్ 5: మండలంలోని పలు గ్రామాలకు అంతర్గత రోడ్లు, వాగులపై బ్రిడ్జిల నిర్మాణం కోసం ఐటీడీఏ సిబ్బంది గురువారం పరిశీలించారు. గురువారం పలు గ్రామాలను ఐటీడీఏ ఏఈ సలార్ స్థానిక నాయకులు కోరం సురేందర్‌తో కలిసి పరిశీలించారు. పోశాలు, ఈది గణేష్, సుదీప్, సాయి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

భద్రాద్రి రామయ్యకు నిత్యకల్యాణం

భద్రాచలం, డిసెంబర్ 5: భద్రాచలం దివ్యక్షేత్రంలోని బేడా మండపంలో గురువారం అర్చకులు స్వామివారికి నిత్యకల్యాణం నిర్వహించారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతం పలికి ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్య బలిహరణ, నిత్యపూజలు జరిపారు. కల్యాణంలో పాల్గొన్న దాతలకు ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు. కార్యక్రమంలో అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాల బాలికలకు కుట్టుమిషన్లు పంపిణీ

కుట్టు మిషన్లు బాలికలకు అందజేస్తున్న భద్రాచలం ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ శివనాయక్

భద్రాచలం, డిసెంబర్ 5: దివ్యాంగుల అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని వికాసం పాఠశాల బాలికలకు కుట్టుమిషన్లు ఇస్తానని చెప్పగా వాటిని గురువారం భద్రాచలం ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ వి.శివనాయక్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. దివ్యాంగ దినోత్సవం రోజున నిర్వహించిన ఆటల పోటీల్లో విజేతలకు మెమోంటోలు, ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్సై మధుప్రసాద్, పాఠశాల ప్రిన్సిపాల్ అరుణకుమారి, సిబ్బందితో పాటు న్యాయవాది రవితేజ, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

ఆటల పోటీల విజేతలకు అభినందన

విద్యార్థులను అభినందిస్తున్న పీవో రాహుల్

భద్రాచలం, డిసెంబర్ 5: గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న వికాసం పాఠశాలలో చదివే బాల,బాలికలు దివ్యాంగ దినోత్సవం సందర్భంగా ఆటల పోటీల్లో మెడల్స్ సాధించడంపై ఐటీడీఏ పీవో రాహుల్ గురువారం ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. అనిత, సందీప్, వైశాలి, అన్నపూర్ణ, సాగర్, భానుశ్రీ, దీపిక బహుమతులు సాధించారు. డీడీ మణెమ్మ, ప్రిన్సిపాల్ అరుణకుమారి, టీచర్లు అరుణ, ప్రియాంక, కృష్ణవేణి, నాగలక్ష్మి, బాలబాలికలు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యాలయాలు ప్రారంభం

తవిశెలగూడెం పంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కూనంనేని

పాల్వంచ రూరల్, డిసెంబర్ 5: మండలంలోని తవిశెలగూడెం, పుల్లాయిగూడెం పంచాయతీ కార్యాలయాల నూతన భవనాలను గురువారం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు ప్రారంభించారు. తహసీల్దార్ వివేక్, ట్రైబల్ వెల్ఫేర్ ఈఈ తానాజీ, డీఈలు మధుకర్, రామకృష్ణ, ఎంపీవో నారాయణ, సీడీపీవో లక్ష్మిప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రి తనిఖీ

కొత్తగూడెం ఎడ్యుకేషన్, డిసెంబర్ 5: కొత్తగూడెం ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు గురువారం తనిఖీ చేశారు. రికార్డులను, రిజిస్టర్లను పరిశీలించారు. 39 మంది వైద్యులకుగాను 12 మంది మాత్రమే విధులకు హాజరవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. హాజరు రిజిస్టర్ నిర్వహణలో లోపాలను గమనించి సూపరింటెండెంట్‌ను మందలించారు.

ఛత్తీస్‌గఢ్‌లో ఇద్దరు మాజీ సర్పంచ్‌ల హత్య

కొత్తగూడెం క్రైం, డిసెంబర్ 5 : ఇద్దరు మాజీ సర్పంచ్‌లను మవోయిస్టులు హత్య చేసిన ఘటన ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లాలో గురువారం వెలుగు చూసింది. వివరాలు ఇలా ఉన్నాయి. బీజాపూర్ జిల్లాకు చెందిన ఇద్దరు మాజీ సర్పంచ్‌లైన సుఖ్‌రామ్ ఆవ్‌లం, సుక్లు ఫర్సాలను మావోయిస్టులు మంగళవారం అర్ధరాత్రి అపహరించుకెళ్లారు. ఆ తర్వాత హత్య చేసినట్లుగా తెలుస్తున్నది. మావోయిస్టు పార్టీకి సంబంధించిన సమాచారాన్ని పోలీసులకు చేరవేస్తున్నారనే నెపంతోపాటు బీజేపీ నాయకులను మావోయిస్టులు టార్గెట్ చేసినట్లుగా తెలుస్తున్నది. సదరు ఇద్దరు మాజీ సర్పంచ్‌లను మావోయిస్టు అపహరించుకు వెళ్లి మారణాయుధాలతో హత్య చేసినట్లు పోలీసులు పేర్కొంటున్నారు. ఈ ఘటన బైరామ్‌గఢ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మంచినీటి ట్యాంకుల వద్ద పారిశుధ్య కార్యక్రమాలు

బూర్గంపహాడ్, డిసెంబర్ 5: సారపాక పంచాయతీలో ఈవో కంది మహేష్ ఆధ్వర్యంలో గురువారం మంచినీటి ట్యాంకుల వద్ద పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించారు. దుగ్గెంపూడి కృష్ణారెడ్డి, ఇంగువ రమేష్, కనితి కృష్ణ పాల్గొన్నారు.

మోటర్లకు కెపాసిటర్లు ఏర్పాటు చేస